వారఫలం-పంచాంగం

4-10-1959 మొదలు 10-10-1959 వరకు

గ్రహస్థితి

కన్యలో సూర్య, కుజ, రాహువులు, తులలో బుధ శుక్రులు, వృశ్చికంలో గురువు, ధనస్సులో శని, మీనంలో కేతువు, చంద్రుడు తుల, వృశ్చిక, ధనస్సు, మకరాలలో.

బంగారంధర 4, 5, 6 తేదీలలో పెరిగి, 7, 8 తేదీలలో తగ్గే అవకాశం ఉంది.

వేరుశనగ వన్నె, నూనె ధరలు 4, 5, 6 తేదీలలో స్థిమితంగా పెరిగి ఉంటుంది.

మేషం

గతవారంకన్నా, యీవారం యింకా యెక్కువ ప్రోత్సాహవంతంగా, లాభకరంగా ఉంటుంది. వృత్తి, వ్యాపారాలలో పెంపుదల కనబడుతుంది. ఆరోగ్యం విషయమై యీవారం కూడా శ్రద్ధచూపవలసి ఉంటుంది. చర్మ సంబంధమైన బాధలు వస్తవి. స్థిరాస్తి అభివృద్ధి, గమార్పులు, క్రయ విక్రయాలు మొదలయిన ప్రయత్నాలు యీవారం ఒక రూపానికివస్తవి. లౌకిక వ్యవహారాలు అవుతవి, యీనిమిత్తంగా విజయవంతమయిన ప్రయాణాలు చేస్తారు. శుభ కార్యాలు నెరవేరుతవి. 8, 9 తేదీలలో ప్రయత్న సిద్ధి, పుణ్య కార్యాలు.

వృషభం

గ్రహబలం అనుకూలంగానే ఉంది. వివాదాలలో, వ్యవహారాలలో మీమాట నెగ్గుతుంది. అయితే, మీరు ఊడగొండి అని, కటినుడుఅని అనిపించుకొనవలసి రావచ్చు. వృత్తి, ఉద్యోగాలలో యీవారం మీ ప్రయత్నాలు నెరవేరుతవి. దూరదేశాలకు పోవటం, దూరదేశాలలో ఉండేవారివల్ల విజయం, లాభం, సంపాదించటం జరుగుతుంది. చెవి వాపు వంటి చిక్కులు తల యెత్తుతవి. శుభ కార్యాలు, పుణ్యకార్యాలు సుఖవంతంగా పూర్తి అవుతవి. విజయప్రదమయిన కాలం. 6, 7 తేదీలలో డబ్బు రాబడి, మించిన ఖర్చులు, ప్రయాణాలు.

మిథునం

అప్పోప్పా—ఎట్లాగో, డబ్బు వృద్ధిగా వస్తవి వచ్చి, స్వబంధు, మిత్ర వర్గం కోసం విరివిగా ఖర్చు చేస్తారు. ఏం చేసినా, బుద్ధివర్గంలోనుంచి శత్రువర్గం ఏర్పడుతుంది. మీచేత డబ్బు ఖర్చు చేయుయిస్తారు. వృత్తి, వ్యాపారాలలో కొన్ని ప్రయత్నములయిన మార్పులు వస్తవి. లోగడ ప్రయత్నించిన మితం ఏర్పడుతుంది. పదిమందికి కష్టాలు చేస్తారు. స్థిరాస్తిని గురించి వ్యవహారాలు, ప్రభుత్వపరమైన వివాదాలు వచ్చేసూచన లున్నవి. దాని యీవ్యాప్తులు ఎక్కువగా ఖర్చు చేస్తారు. శుభకార్యాలు కలిసివస్తవి. 9, 10 తేదీలలో శుభ త్రిప్పటి.

కర్కాటకం

ఈ వారం వృత్తి, వ్యాపారాల విషయంలో బాగా అనుకూలంగాఉంటుంది. హోదా పెరుగుతుంది. సుఖవంతమయిన స్థానం మార్పులు వస్తవి. నౌకర్లు మొదలయిన పరివారం పెరుగుతుంది. లౌకిక వ్యవహారాలలో కొనసాగుతుంది, మూడు వారాలలో లేని ధైర్యం, ఉత్సాహం యీవారం కనబడుతవి. అధికారులు మీ పక్షాన ఉంటారు. స్థిరాస్తి వల్ల బాగా లాభం వస్తుంది. అప్పు అవసరములు, గ్రంథ రచన మొదలయిన పనులు యీవారం ప్రారంభిస్తే బాగా వృద్ధికి వస్తవి. జాగరూకతతో ఉండే పనులు వద్దు. 4, 5 తేదీలలో విందులు, శుభకార్యాలు అనుకూలత.

సింహం

గడిచిన కొన్ని నెలల కాలం ఉంటూ ఉన్న కుటుంబపు చికాకులకు యిప్పుడు ఒక దారి ఏర్పడుతుంది. ఒకరివల్ల ఒకరికి ఉంటూ వున్న చిక్కులు తొలిగిపోతవి. స్థిరాస్తి వల్ల డబ్బు వస్తుంది. శుభ కార్యాలను గురించి ప్రయత్నాలు చెయ్యవలసివస్తవి. నౌకర్లవంటి వారితో విరోధాలు వస్తవి. వారం రెండవ సగంలో దొంగలవల్ల, జ్ఞాతులవల్ల చిక్కులు కనబడుతవి. శుభకార్యాల ప్రయత్నాలు ఒక నిర్ణయానికి వస్తవి. 9, 10 తేదీలలో వృత్తిలో తగాదా సూచనలు, క్రమ యెక్కువ.

కన్య

ఖర్చుకు లోటు ఉండదు; ఖర్చుకూ నిర్ణయుడదు. ఇంట్లో విందులు, వివాహాలు వస్తవి. కొని, విక్రయాలు ఏవిధంగా ఉన్నవి. కొని, విక్రయాలు ఏవిధంగా ఉన్నవి. దాని వల్ల ఖర్చు ఎక్కువగా ఖర్చు చేస్తారు. శుభకార్యాలు సిద్ధిస్తవి. 9, 10 తేదీలలో శుభ త్రిప్పటి.

తులా

ఈ వారం చాలా హుషారుగా ఉండాలి. మీ మనోధైర్యాన్ని ఆధారంచేసుకొని మీవల్ల మంచిపనులు లాభం సంపాదించటానికి కొందరు ప్రయత్నిస్తారు. దుబారా ఖర్చులు యెక్కువ అవుతవి. త్రిప్పట యెక్కువ, ఆరోగ్యం సరిగా ఉండదు. డబ్బు అప్పు చెయ్యవలసిన అవసరాలు కనబడుతవి. సంబంధంలేని వ్యవహారాల మీద డబ్బు ఖర్చుకావటం, వాటిని గురించి తిరగవలసిరావటం జరుగుతుంది. మీ కన్నా తక్కువ దర్జాలోని వ్యక్తులు మిమ్మల్ను చికాకులోకి ప్రయత్నిస్తారు. వృత్తిలో శ్రమ, గౌరవం విశేషం. 6, 7 తేదీలలో విందులు, సజ్జన సహవాసం.

వృశ్చికం

మీ రాశికి యిది చాలా అనుకూల వత్సరం. సాహిత్యకళాపీఠం, విజయవాడ.

చిన్నకథ:

దూరపు కొండలు

తమలపాకులాగా నవనవలాడుతూ పుండే యశోద ఇప్పుడు లదోలాంది. ఆనోత్రాలలో జ్యోతి లేదు. ఆ ముఖంలో కళలేదు. ఆ చెవులపైని చిరునవ్వు కనపడదు. ఏదీ ఆ యవ్వనం ? ఎక్కడ ఆ విలసితం ?

యశోదను చేసుకున్నవాడు ఎంతో అదృష్టవంతుడనుకున్నా. ఆ అదృష్టాన్ని నాదిగా చేసుకుందామని మనసు ఆరాటపడిందికూడా. అది ఎందుకు సాధ్యం కాకూడదు ? యశోద నాకు పరాయిదికాదు. మా అమ్మతరపు బంధుత్వం. మా అమ్మ యశోద అమ్మమ్మ అక్కచెల్లెళ్ల బిడ్డలు. ఆవిధంగా యశోద అమ్మమ్మ నాకుపెద తల్లి అవుతుంది. ఆమె నేనగాటే చాలా యిదిగా వుంటుంది. యశోద నాకెందుకు దక్కగూడదు?

నాకు ఆ అర్హత లేదంటుంది యశోద తల్లి. మా అమ్మ ఒకసారి మాటల సందర్భంలో ఈ విషయం మాటాయగా ప్రస్తావిస్తే ఆమె మూతి, ముక్కు విరిచిందట. అది సుతరామా అమ్మ వాళ్లింటికి పోలేదు.

ఒకనాడు యశోద ఎందుకో మా ఇంటికి వచ్చింది. నేను మంచం అల్లుతున్నా. "మామా, నాకూ మంచం అల్లటం నేర్పరాదా?" చిలిపిగా

శ్రీమతి: కె వరలక్ష్మి

నాకేసి చూస్తూ అన్నది." మాని నులక మంచాలు, మీవి నవారు మంచాలు. మాకు, మాకు పాత్తు ఎక్కడ" అన్నాను నేను.

యశోద ముఖం ముడుచుకుపోయింది. ఆ ముఖాన్ని చూడ్లేకపోయా. ఎందుకన్నానా అనిపించింది. మళ్లీ యశోద ముఖంలో చిలిపితనం చూడాలనిపించింది.

"పోనీ నేర్పితే ఏమిస్తావు?" అన్నాను.

"మాని నవారు మంచాలు, మీవి నులక మంచాలు. నేర్చుకొంటేమాత్రం ఏంలాభం" నామాట నాకు ఒప్పజెప్పింది. ఏమో అనుకున్నా. మాటలు కోటలు దాటుతున్నాయ్. యశోద మాటల పుట్ట అని ఆదివరకే నాకు తెలుసు. అందుకే కాస్త జాగ్రత్తగా మాట్లాడాలి.

"నవారు మంచం నులకమంచం కావటం ఎంతసేపు. నువ్వు మాయింటికొస్తే ఈ నులక మంచమే నీకు గతి" మొత్తమీద ధైర్యంచేసి అన్నాను. తీరా అన్న తర్వాత నాలుక కరుచుకున్నా. ఏమంటుందో? నా హృదయంలో రైళ్లు పరుగిడుతున్నాయి . . . . . యశోద కిలకిల నవ్వింది. ఆ నవ్వుకు బుగ్గలు సొట్టబడ్డాయి. అప్పుడు యశోద ఎంత అందంగా ఉంది. ఆ నవ్వులో ఎంత మాధుర్యం. ఆ సొట్టలుపడ్డప్పుడు బుగ్గలు ఎంత సొగసుగా వున్నాయి ! నే నన్నమాటకు యశోద నవ్వింది? నాకు ఎక్కడలేని బలం వచ్చింది. నేను ఆకాశమంత ఎత్తు పెరిగినట్టనిపించింది. నా మాటను అర్థం చేసుకొనే నవ్వి ఉంటుంది. అప్పటికి నేను అదృష్టవంతుణ్ణే అనిపించింది. ఇంతలో మమ్మ అక్కడికి వచ్చింది.

"అమ్మమ్మా మామకు తొందరగా పెళ్లి చెయ్యి. లేకపోతే చెడిపోతాడు." అంటూ కిలకిల మన్నది.

"ఏమొనమ్మా, దువ్వపోతుల అరక దున్నే నీ మామయ్యకు పిల్లనివ్వద్దూ." మాఅమ్మ ఎత్తి పొడుపు యశోదకు అర్థమయిందో లేదో తెలియదుగాని, ఆ మాటను అట్టే పట్టించుకోలేదు.

"మామ ఇంగ్లీషు చదివినోడు. దున్నపోతుల అరకమానేస్తే సర్కారులో ఉద్యోగం ఎస్తుంది. అప్పుడు మామయ్యకు మేమ జ్ఞాపకముంటామా ఏ పట్నం పిల్లనో పెళ్లాడడూ? వస్తానమ్మా—ఆలస్యమైతే అమ్మ కోప్పడుతుంది . . . . . మామయ్య, రే పొస్తాను. నులక అల్లటం నేర్పాలి . . . . . " అంటూ యశోద పరిగెట్టులాగా పరుగెత్తింది. నేను నులక ఉండ చేతిలో పెట్టుకొని అలాగే చూస్తూ ఉండిపోయా.

"యశోదకు సంబంధం వచ్చిందట" అని మమ్మ అనటంతో నేను మళ్లీ ఈ ప్రపంచంలో పడా.

"అయినా మన పిచ్చేకాని దున్నపోతులసేద్యం వాడికి ఆ అమ్మాయిని ఇస్తారా? బంధుత్వాలుంటే వాటిదారి వేరు. ఈ కాలంలో బంధుత్వాలు రాగి దమ్మిడికి పనికిరావు. అబ్బో, వాళ్లెక్కడ. పెద్ద జమీందారు వాళ్లింటికి అల్లుడు కావాలంట . . . . . అయినా నీ కెందుకిస్తారు? ఇంగ్లీషుచదివినోళ్లు ఎవళ్లయినా దున్నపోతుల సేద్యం చేస్తుండారా? ఏదో ఒక సర్కారు నౌకరి మామకోక నీకు ఇదొక పిచ్చి. ముసలోళ్లం ఇద్దరం ఉన్నాంగా, ఆ చేరెడు చేసుకోటానికి . . . . . అయినా నా నోరు నెప్పట్టాల్సిందేగాని, నే జెప్పేది నీకొక లెక్క, జమా! ఎట్లాగో ఊరేగండి . . . . నాకెందుకు" అంటూ మా అమ్మ ఏమేమో గొణుగుతూంది. ఆ గొణుగుడు, సణుగుడు మమ్మకి మామూలే. నేను ఎన్నోసార్లు చెప్పా—మన ముగ్గురు పొట్టలకీ మనకున్న పదికరాలూ చాలు— అని ఉద్యోగాలు ఇంతకంటే ఎక్కువ కూడు పెడతాయా? ఎంత చెప్పినా ఆమె ధోరణి—ఆమెదే. పైగా నేను ఉద్యోగం చేస్తుంటే యశోదను నాకివ్వవచ్చునని మా అమ్మ భ్రమ. ఏమో వంద రూపాయిల ఉద్యోగం కంటే పోయిగా దున్నపోతుల సేద్యమే ఉత్తమం అని నా నమ్మకం. మా నాన్న ఇదేవీ పట్టించుకోడు. పోతే ఉద్యోగానికి పా, లేకపోతే పాలం పని చెయ్యి—అనేది ఆయన ధోరణి. నేను సేద్యమే చేస్తానంటేనే—నంటాడు. కాదువాడు ఉద్యోగమేచెయ్యాలని మమ్మ అంటే—నరే, చేయించుకో —అంటాడు. ఇంతకూ మా అమ్మదే తగనిఆరాటం. నేను ఎక్కడో పట్నంలో ఉద్యోగం చెయ్యాలనీ, యశోద నిచ్చి నాకు పెళ్లి చెయ్యాలనీ, ఇద్దరికీ తిండి వండిపెడుతూ ఆమె మాతో ఉండాలనీ ఎప్పుడూ కలలు కంటూ వుంటూంది.

"ఇంతకూ ఆ ఉద్యోగం దొరకద్దూ" అని నేనంటే— దొరికిన వాళ్లందరికీ కొమ్ములొచ్చి నయ్యా, నీకుమాత్రం ఎందుకు దొరకదూ"— అంటుంది. రోజూ ఇంట్లో ఇదే వరస.

ఏమైనా యశోదకు సంబంధం వచ్చిందనే సరికి నా మతి పోయినంతపనైంది. ఇంతకూ యశోద ఉద్దేశమేమిటో?

మర్నాడు యశోద అన్నమాట ప్రకారం మా ఇంటికి రానే వచ్చింది. మా అమ్మ మిరపతోట దగ్గరకు పోయింది. నేను ఏదో పుస్తకం చదువుకుంటున్నా. యశోద ఇవ్వాళ మరీ అందంగా ఉంది. అచ్చం క్రొత్త పెళ్లికూతురులాగే ఉంది

"పెళ్లిచూపులవాళ్లకు చేసిన పిండివంటలు నాకూ రెండు తేగూడదూ" అన్నాను నేను నవ్వుతూ.

"వాళ్లు పెళ్లిచూపులవాళ్లు, నువ్వు ఒట్టి చూపులవాడివి. నీకెందుకు పిండివంటలు."వేళకోళం చేసింది యశోద.

"ఇంతకూ వాళ్లను పొగనంపే వమ్మన్నావా? లేక . . . . . "

"లేదు . . . . . పొట్టనిండా అడ్డు పెట్టి నిద్రపుచ్చి వస్తున్నా . . . . . "

"పొట్టనిండా పెట్టి నిద్రపుచ్చే రోజులు ముందున్నాయి."

"అందుకేగా నులకమంచం అల్లుకుంటున్నావు . . . . . అల్లటం అయిపోయిందా?"

"వెధవ నులక మంచాలు . . . . . చాందిపి మంచాలు వస్తాయిగా. ఎలాగూ పెద్ద యింటి కోడలవు కాబోతున్నావు. . . . "

ఆ మాటకు యశోద ముఖం చిన్నబోయింది. తల దించేసుకుంది. బదులు పలకలేదు.

"కోపమొచ్చిందా?" అన్నాను మెల్లగా.

"కోపమెందుకు? నేను పెద్దింటి కోడలనైతే నువ్వు చక్కగా చదువుకున్న అమ్మాయిని పెండ్లాడవచ్చుగా." ఆ మాటలో నాకు ఏదో తెలియని బాధ కనుపించింది. నామనస్సు చివుక్కుమన్నది. యశోదను వోదార్చాలనిపించింది. ఐనా నే నెవర్ని వోదార్చటానికి? యశోద నేత్రాలలో నీళ్లు తిరగటం చూశాను. ఎందుకో ఆ బాధ? నేను వోర్చుకోలేకపోయాను. యశోదను అలా చూడ్లేను. ఆప్రయత్నంగా చెయ్యపట్టుకున్నా. నా మటికట్టబడిన రెండు వెచ్చటి కన్నీటి బిందువులు రాలాయి. "ఏడుస్తున్నావా?" అన గలిగాను కష్టంమీద. యశోద మాట్లాడలేదు. "సంబంధం ఇష్టంలేదా?" అన్నాను మళ్లీ.

"ఇష్టంలేక చేసేదేముంది మామా?"

"మరి ఆ కన్నీరు?"

"ఆమాట చెప్పగూడదూ"

"చెబితే ప్రయోజనం"

"ఇష్టం లేని పెండ్లి చేస్తారా?"

"నా ఇష్టాయిష్టాలతో పనిలేకుండానే అన్నీ ముగిసిపోయాయి"

"నీకు నోరులేదా?"

"నామాట వినేవాళ్లు లేకనే . . ."

"అయితే ఏంజేస్తావు?"

"ఏం చెయ్యమంటావు?"

"నేచెప్పినట్లు చేస్తావా?"

"మరి నిన్ను అడగటందేనికి?"

"నాతో లేచిరమ్మంటే వస్తావా?"

యశోద వళ్లు చిరుచెమట పట్టింది.

"అంతవనా మామయ్యా" గొద్దనికంగా అన్నది.

"అంత పని నువ్వుచెయ్యలేవు కాబట్టే నే వడిగాను. నువ్వేకాదు. ఎవ్వరూ చెయ్యలేరు. నామట్టుకు నేనే చెయ్యలేను."

"మరెందు కడిగావు? ఇదేమైనా వేళాకోళమనుకున్నావా? నరే వస్తానంటే ఏం చేసేవాడివి ధైర్యం లేని మగవాడివనిపించుకున్నావు."అంటూ యశోద చరచర వెళ్లిపోయింది. నామనస్సు చెదిరిపోయింది యశోద అందరివంటి ఆడపిల్ల కాదు. ఆమెను నేను ఉద్ధరించలేను అని తేలిపోయింది. నా అసమర్థత వెల్లడయింది. ఇక నేను ఆ ఊళ్లో క్షణం ఉండలేకపోయాను. కాలికి బుద్ధిచెప్పా. పట్నానికి చేరుకున్నా. తిరిగి తిరిగి ఒక కంపెనీలో చిన్న ఉద్యోగం సంపాదించా. మా అమ్మ సంతోషించింది. కాలచక్రం గిర్రున తిరిగింది. యశోద పెద్దింట కోడలయింది. మరునటి సంవత్సరమే మగడు పుట్టింటికి సాగనంపాడు. కారణం ఏమీలేదు. కట్నాలు, కానుకలకు సంబంధించి అనుకున్న వాగ్దానాలు తీర్చలేదనే, పెద్ద ఇంటికోడలు అవుతానని అర్రాటం చేశారు. తలకు మించిన వాగ్దానాలు వెత్తిన వేనుకున్నారు. ఆ వాగ్దానాలు వడ్డీలు కూడా పెరిగాయి. కొడుకులు ఎదురు తిరగటంతో వాగ్దానాలన్నీ చెల్లలేదు. వాగ్దానాలు చెల్లకపోతే నీవూ మా ఇంట్లో చెల్లబడి కావు. పొమ్మన్నారు. యశోద ఇప్పుడు చెల్లని రూపాయి. అత్తింటికి దూరమైంది. పుట్టింటికి భారమైంది. యశోద ఇప్పుడొక జీవచ్ఛవం. "జమీందార్లు కావాలని మనల్ని పురుగులకంటే హీనంగా చూసారే. ఇప్పుడేం పాపుకుంటున్నారు" అని మమ్మ ఎత్తిపొడుస్తుంటుంది. అయినా యశోద తప్పు ఏమీ లేదని ఎందరికి తెలుసు ?

చిత్రజగతి

బృందావన ఫిలింస్‌వారు "ఇష్టంలేని పెళ్లి" అనే చిత్రం నిర్మిస్తున్నారు. శ్రీదుర్గారావుప్రచారిన కథ యిది. మాటలు శ్రీ కొప్పలి, పాటలు సముద్రాల, కొసరాజు వ్రాశారు.

అమర్‌నాథ్, జమున, శ్రీరంజని జానియర్, హరనాథ్, సి. ఎస్. ఆర్. మున్నగువారు నటిస్తున్నారు.

* * *

విటల్ ప్రొడక్షన్స్‌వారు "పెళ్లిమీద పెళ్లి" అనే చిత్రాన్ని శ్రీ రమణమూర్తి, కృష్ణకుమారి, మీనాక్షుమారి, చలం, లంకసత్యం మున్నగువారితో నిర్మిస్తున్నారు.

భీమడోలు

భీమడోలు బ్లాక్ సమితిలో వ్యవసాయ డిమాన్‌స్ట్రేటర్‌గా యుంటూ అతిశ్రేష్ఠ బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరుగా ప్రమోట్ చేయబడిన శ్రీ పి. శ్రీనివాసరావుగారికి పురప్రముఖులు సెప్టెంబరు 27 న శ్రీ శు భోదయా రిక్రియేషన్‌క్లబ్ ఆవరణలో క్లబ్ అధ్యక్షులు శ్రీ సుంకర చంద్రమౌళీశ్వరరావు గారి అధ్యక్షతను పిడింగులివిందు జరిపి వారి గుణగణాలనుగూర్చి ప్రశంసించారు. శ్రీ శ్రీనివాసరావుగారు సముచితరీతిని సమాధానమిచ్చారు.

వ్యాసపీఠం

బాలభారతి

రచన : శ్రీ పైడిపాటి సుబ్బరామశాస్త్రి గారు. ప్రాప్తిస్థానం : భారతీ నికేతన్, మారుతీ నగర్, విజయవాడ. వెల : 60 న.పైసెలు.

శ్రీ పైడిపాటి సుబ్బరామశాస్త్రిగారిపాలి దాశవావంట నాగలిలాటిది. నిరంతరకృషి. వీరి కవితావేశానికి విదర్శనం. వీరి కావ్యాలు, గేయాలు, నాటకాలు ఆంధ్రదేశానికావాలపరిచయమైనాయి. ఇప్పుడీ బాలభారతి రచించారు.

"అతడు త్రొక్కిన బాట, అరుదయ్యె నీ తోట" అన్నట్లుగా వీరు బాలలగేయాల్ని పుస్తకంగా ప్రచురించారు. "శ్రీ వెంకట పార్వతీశ్వర కవులు, చింతా దీక్షితులుగారూ బాలురను గురించి వ్రాసిన రచనలు చదివినపిదప నేనుకూడా బాలవాఙ్మయం సృష్టిస్తే బాగుంటుందనే సంకల్పం కలిగింది" అని వీరు 'కృతజ్ఞత'లో వ్రాశారు. పైచెప్పిన ఇద్దరుపెద్దలతర్వాత చాలామంది బాలవాఙ్మయాన్ని సృష్టించారు. అయినా ఒకరు సృష్టించారనేమిటి? శాస్త్రిగారి దృష్టి దానిమీదపడింది, వ్రాశారు.

ఈ చిన్ని పుస్తకంమీద అభిప్రాయమంటూ చెప్పడంకంటె ఇందులోనుంచి రెండు ఉదాహరణలిస్తే బాగుంటుందనుకొంటాను.

శ్రావణపట్టీ

"చిట్టిమామా వచ్చాడు
శ్రావణపట్టీ తెచ్చాడు
పళ్లూ, అడ్డూ తెచ్చాడు
పట్టూపీర, బొట్టూపెట్టి
కాటుక్కాయా—వెండి
బంగరు భరిణె
గలగల గవ్వలు
మిలమిల పాపులు
పట్టీస్ త్రిపీస్
వాచీ—చక్కా
దుస్సుకు—పంటా

బుక్కాయ్ చల్లండి
అడుగులు సరిగా, అడుగులు వడిగా
అల్లదె 'వీరాంగం'
దండా దింపుతు గాంధితాతకూ
దణ్ణం పెట్టండి.
దణ్ణంపెట్టి దగ్గిరికొస్తే
గులాబు కొట్టండి...

విజ్ఞానసుధ

రచయిత శ్రీ మారేమళ్ల నాగేశ్వరరావు, బి.ఏ (ఆనర్సు) ప్రాప్తిస్థానం : మారుతీ బుక్‌డిపో, గుంటూరు—1. వెల : రూ. 3—50.

మన దేశం దాస్యశృంఖలాల్లో చిక్కుకున్నప్పటినుంచీ అనుకోకుండా అజ్ఞానం పేరిట, అంధకారం, బానిసత్వంపేరిట నీరసత్వం మానవ హృదయాన్నీ, సంఘాన్నీ పెనవేసుకుపోయాయి. స్వాతంత్ర్యగమనం చిమ్మచీకట్లో చిరు వెలుగుగా మాత్రమే అభ్యమైంది. ఆ వెలుగును అఖండజ్యోతిగా వెలిగించి, తిరిగి భారతదేశ ఖ్యాతి ఖండఖండాంతరాలలో నిండేలాగా చేయవలసిన బాధ్యత రచయితలపైనా, సంస్కర్తలపైనా ఎక్కువగా పడింది.

విజ్ఞాన మీ సీమకు క్రొత్తవస్తువు కాదు వెలుగు ఎరువు తెచ్చుకోవలసిన అవసరంలేదు మాటువడిన మహత్తరశక్తిని వెలికితీయడమే మన వేళలోని కళాలకర్తవ్యం. శ్రవులందరూ తమ రచనలద్వారా ఒక జ్యోతిని వెలిగించి, మూఢత్వంతో నావాన్ని పూరించి కృతకృత్యులు కావచ్చు. శ్రీ నాగేశ్వరరావుగారు అలాటి పూనికతోనే ఈ గ్రంథాన్ని రచించారు. వారిప్రాదయంలో కొన్నులగా పడి వున్న విజ్ఞానవిశేషాల్ని కొన్నిటిని సేకరించి, చక్కగా వ్యాసాలద్వారా వాటిని ఆంధ్రులోకానికిఅందించారు. అయితే, ఈ వ్యాసాలు ఏఒక్కప్రత్యేకవర్గానికీ చెందలేవు. వలనచిత్రపరిశ్రమవద్దనుంచి కుటీరపరిశ్రమలవరకూ, వార్తాపత్రికలవద్దనుంచి భూదానయజ్ఞంవరకూ, ప్రయాణం మొదలు వ్యాయామం వరకు ఆధునికయంత్రాలు మొదలు ఆంగ్లభాషాభవితవ్యం వరకూ విస్తరించి వున్నాయి. మొత్తం శీర్షికలు 35.

ఈ గ్రంథానికి 'కరుణశ్రీ', శ్రీ పి. వెనుమంతరావు, శ్రీ వల్లభజోస్యుల సుబ్బారావుగారలు విపులమైన పీఠికలు వ్రాశారు. గ్రంథానికి 'ముంగిట కట్టిన ముత్యాలతోరణాలుగా' వున్నాయి. ఆంధ్రులందరూ చదవతగిన గ్రంథం. ఈ చిన్ని సెలయేరు పాయపాయలై తీయటి తెలుగు నదులకు ఆలవాలమవుతుందని ఆశిస్తున్నాం.

భోగీరలోయ

అడవిబాపిరాజుగారి కథల సంపుటి

ఇందులో ఆరు కథ లున్నాయి. మొదటిదే భోగీరలోయ. మాళవ మహామంత్రి ఆనందమహుడు మహారాణి కల్పారమాల—శిల్పార్జునుల మధుర మనోహరాజ్ఞ్యల ప్రణయ గాథ యిది. రచయిత వీరిద్దరిచేతా కథను ఎంతో చక్కగా చెప్పించారు.

కథలో ప్రత్యక్షసన్నివేశంలోను శ్రీ బాపిరాజు గారి ప్రతిభ ఉట్టిపడుతూవుంది. ఒక సందర్భంలో శిల్పార్జునుడు ఆమెను వర్ణిస్తాడు: "ఇది వెన్నెల రేఖ, వెన్నెలలోని శిరీషకుసుమం. పాలవెల్లువ తరగ. ఈమె అందంలో ఏమి వంక వున్నది ?...." అని.

మరోచోట "నువ్వుదన్నుప్రేమిస్తున్నానా?" అని శిల్పార్జునుడడిగితే కల్పారమాల అంటుంది— "వెన్నెల అంటే కలువలకు ప్రేమా? సూర్యకాంత పుష్పం సూర్యుణ్ణి కోరుతుందా ? పుష్పము తేనెను కోరుతుందా? ప్రభూ! నన్ను స్వీకరించుకోండి. నేను మీ ప్రేమభిక్ష లేనినాడు హోమంలోని నుసిని కదా !"

మిగిలిన కథలు"నాగేటి చాలు"—
సాగిందు నాగలి
సాగించు రెడ్డి
వేంత ప్రవహించు
చాలుతో దుక్కితో

అని పాడుకొంటూ భూమినుంచి బంగారాన్ని పండించే రైతు జీవిత గాథ.

నరసన్నపాపాయి హరిజన బాలుని కథ.

బొమ్మలరాణి తోలుబొమ్మలాటలో మీనాక్షి మంజుల గానానికి ముగ్ధుడైన విద్యాధికుడు కామేశ్వరరావు వలచి ఆమెకోసం తన జీవితాన్ని ధారపోసి పరిణయమాడిన రమణీయ గాథ.

"జగ్గన్న గంటం"—కడలి జగ్గన్న కవి. తంజావూరు రఘునాథభూపాలుని ఆదరాభిమానాలకు భాజనుడై, నాగమనీడుకు మంత్రియై, "సత్యభామ విజయం", "నాగమనీడు ప్రభుత్వం విజయం" అను గ్రంథాలను రచించిన కథ.

"దీపం సెమ్మ"—కుంభకోణం సెమ్మ కథ

ఈ కథలన్నీ భోగీరలోయలో మిరుమిట్లు కొలుపుతూ మెరిసే అనర్హమణులు శ్రీ బాపిరాజుగారిని, ఆయన ప్రతిభను మనకు జ్ఞాపకం చేస్తూ పుండే సుందర నవ ప్రమాణాలు.

ఆరోగ్యమే మహాభాగ్యము

రచన : డాక్టర్ గుంటుపల్లి రాధాకృష్ణమూర్తి, బి.ఎస్‌సి., ఎం. బి. బి. ఎస్., డి. ఒ. భారత ప్రభుత్వపు వయోజనవిద్య తృతీయ పోటీలో ఒక బహుమతిపొందిన పుస్తకమిది.

"ఆరోగ్యం జాతి అభ్యుదయానికి తొలివేరు, వేడుకు పునాది ఎటువంటిదో జాతికి ఆరోగ్యం అటువంటిది. ఆరోగ్యంఅంటే రోగంలేకపోవటమే కాదు. పూర్తిగా పెరిగిన దేహము, సంపూర్ణంగా వికసించిన మనస్సు, పరిపక్వమైన ఆత్మ—ఈ మూడూవున్నప్పుడే మానవుడు ఆరోగ్యవంతుడు" అని చెప్పవచ్చు.

రోగం అంటే ఏమిటి ? మన దేశపు ఆరోగ్య పరిస్థితి, హీనస్థితికి కారణాలు, వ్యక్తి ఆరోగ్యం, సంఘం ఆరోగ్యం, ఆహారం, దుస్తులు—ఇవిఅన్నీ పిల్లలకు, పెద్దలకు కూడా సులభంగా అర్థమయ్యే భాషలో రచయిత వివరించారు. క్రౌన్ సైజు; 76పేజీలు; మూల్యం;ఒక రూపాయి; ప్రతులకు: ఆదర్శ గ్రంథమండలి, విజయవాడ—2.

కాశ్మీర్ కథావళి

రచయిత: శ్రీ ఎన్. రాధాకృష్ణయ్య.

దైవభక్తి, భూతదయ, నిగర్వము, లోకోపకారము, సహనము,కష్టే—పలీ,మిత్రద్రోహము, కృతజ్ఞత, పరోపకారము, ధైర్యసాహసములు, వైఫల్యత, అసూయ—అనే శీర్షికలకు తగినట్లు సంధిమతి, మేఘవాహనుడు, చంద్రాపీడుడు,విక్రమార్కు సింహాసనమువంటి చక్కని తాత్కాణాలనదగ్గ కథలుకల గ్రంథ మిది.

2, 3 పారములకు పాఠ్యగ్రంథంగా ఉపకరించడానికి వీలుగా గ్రాంథిక భాషలో రచించబడింది. క్రౌన్‌సైజు,68 పుటలు, వెల 75 న.పైసెలు. ప్రచురించినది : కామేశ్వరీ పబ్లికేషన్స్, బాపట్ల, గుంటూరు జిల్లా.

పంచాయతీ కోర్టు గైడు

రచయితలు: శ్రీ ఎ.వి. రమణరావు, ఆలమూరి నారాయణమూర్తి.

పంచాయతీ కోర్టులు ప్రామిసరి నోట్లు, కాతాబాకీ, జట్టీ కంట్రాక్టు, చేబుదుళ్లు—మొదలైనవాటి కళ్లుంటల్ల పద్ధతి సమగ్రంగా వివరించబడినది.

పంచాయతీ కోర్టులలో లావాదేవీలు కలవారికి ఉపయోగిస్తుంది.

క్రౌన్‌సైజు, 94 పేజీలు; మూల్యం;రెండు రూపాయలు. ప్రచురణ : పంచాయితీ సమాచార్, గూటాల, పశ్చిమ గోదావరి జిల్లా.

సామాన్యౌషధ లక్షణ దీపిక

రచయిత: శ్రీ తోలేటి సేతురాజు.

విద్యార్థుల సామాన్యౌషధ లక్షణ దీపిక—ప్రశ్నోత్తరములు (3వ ప్రకరణము) అనే ఈ గ్రంథంలో వేర్పేరు రోగలక్షణాలు, వాటికి చికిత్సలు,ప్రశ్నోత్తరాలరూపంలో వివరించబడ్డాయి.

హోమియోపతి దేశంలో ఎక్కువగా ఆదరిస్తున్న కాలమిది. రోగాన్ని త్వరలో పూర్తిగా నయంచెయ్యడానికి, పేదలకుకూడాఅందుబాటులో వుండడానికి హోమియో మందులు ఉపకరిస్తున్న మాట నిజం. ఇటువంటిగ్రంథాలు ఈవైద్యంలో ఆసక్తిగల విద్యార్థులకు చాలా అవసరం.

డెమ్మీ1/8సైజు. 550పేజీలు. మూల్యం: నాలుగు రూపాయలు. ప్రాప్తిస్థానం : స్టూడెంట్స్ హోమియో పబ్లిషింగ్ హౌస్, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా.

గోదావరి వరదలు

(3 వ పేజీ తరువాయి)

వినియోగించుకొనేది 4—5 శాతం మాత్రమే. ఎన్ని ఆనకట్టలు కట్టినా, యీ మిగిలిపోయే నీరు మనం వినియోగించుకోవాలంటే గోదావరికి ఇరు ప్రక్కలా తగినంత సేద్యపు భూమిలేదుట. ఉన్న భూమి చాలమట్టుకు కొండలు, గుట్టలతో నిండి ఉన్నదట.

దీని స్వరూపం

కాని యీ నీరు సముద్రానికి పోకుండా మానవాభ్యుదయానికి వినియోగించాలంటే ఒక్కటే మార్గం ఉన్నదట. అదేమనగా, రామపాదసాగర్ వద్దనో, లేక పోచంపల్లి దగ్గరో, పోలవరం దగ్గరో, ఇంకో ఆనకట్ట కట్టి, రిజర్వాయర్ యేర్పరచి, ఆ రిజర్వాయర్‌నుంచి గోదావరి, విశాఖ జిల్లాలకు కావలసినంత నీరు సప్లయి చేయించి, మిగత నీరు కాలవలగుండా కృష్ణా, పెన్నార్ ప్రాంతాలకు మళ్లించడం ఒక్కటే మార్గమట. ఈ పద్ధతివల్ల ఒక్క కోస్తాజిల్లాలకే గాక, రాయలసీమ, తెలంగాణముల కును, చెన్నపట్నానికి, కారేరివరకు తమిళ జిల్లాలకు, కొంతవరకు మైసూరుకుకూడా పుష్కలంగా నీరు ఫరఫరా చేయవచ్చునట. కావేరీ కాలువలగుండా కన్యాకుమారీ, కేరళలకు కూడా పోవచ్చునేమో! ఈవిధంగా యీ గోదావరి జలాలవల్ల దక్షిణ భారతమంతా పునీతం కావచ్చునట. అ